# ఇసుక పూలు

గీతిక కథలు



# ఇసుక పూలు

(కథా సంపుటి)

బి. గీతిక

# ISUKA POOLU

written by **B.Geetika**

**Phone** : 77026 00583

**e-mail** : b.geetika@ymail.com

**Blog** : http ://premalo-manam.blogspot.in

© B. Geetika

**First Edition** : April 2014

**No. of Copies** : 1000

**Price** : 140/-

**For Copies**:

1. **Phone** : 99080 63266

2. **B.Geetika**,
   Dr.No. 2-123,
   Poduru - 534 327,
   W.G.Dt., A.P.

3. **Visalaandhra** All Branches

4. **kinige.com** (for e-books)

**Printed at :**

Sri Sri Printers,
Vijayawada - 520 002
Phone: 9490634849

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. వెన్నెల సోకని పున్నమి | .. | .. | 13 |
| 2. జీవన మాయ | .. | .. | 25 |
| 3. సహజీవనం | .. | .. | 39 |
| 4. బాల్యం | .. | .. | 49 |
| 5. మట్టి మనిషి | .. | .. | 63 |
| 6. ఇసుక పూలు | .. | .. | 70 |
| 7. బంధం సంబంధం | .. | .. | 80 |
| 8. సుపుత్రుడు | .. | .. | 93 |
| 9. పునరావృతం | .. | .. | 105 |
| 10. చైత్రపు చిగురులు | .. | .. | 113 |
| 11. ధర్మ సమ్మూఢచేతా: పృచ్ఛామి | | .. | 121 |
| 12. నరుడా..! ఏమి నీ ఒక్క కోరిక..? | | .. | 129 |

# వెన్నెల సోకని పున్నమి

వెనకబడిన తెగల అభివృద్ధికోసం పనిచేసే కేంద్రప్రభుత్వ సంస్థలో కొత్తగా వచ్చిన ఉద్యోగం..!

మేం నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ట్రైనింగ్‌ని ఆ వెనకబడిన ప్రాంతాల్లోనే ఇప్పించాలని మమ్మల్ని అక్కడకు తీసుకువెళ్తున్నారు.

సిటీల్ని దాటుతూ వెళ్తోంది బస్సు.

నాగరిక మనుషులూ, వాహనాలూ, నున్నని రోడ్లు,.. ఒక్కొక్కటిగా పల్చబడుతున్నాయి. వాటన్నిటినీ పూడుస్తూ.. పచ్చని చెట్లు, పిట్టల అరుపులు, దారిపక్కల వాననీటి వాగులూ..!

ఒత్తైన పచ్చదనాన్ని చూస్తుంటే కళ్ళకి హాయిగా ఉంది.

నాకు ఈ ఉద్యోగం రాగానే కొందరు అభినందించారు. మరికొందరు మాత్రం.. 'అబ్బో.. ఎప్పుడూ పల్లెటూళ్ళకి తిరుగుతూ ఉండాల్సిన ఉద్యోగం..' అని నిరుత్సాహపరిచారు.

బస్సు స్లో అయ్యింది. ఆలోచనల్లోంచి కిటికీలోకి దూకింది నా దృష్టి.

మార్కెట్..! కూరగాయలూ, పళ్ళూ, తేనె, చీపుళ్ళూ, చింతకాయలూ, వగైరాల్ని గుట్టలుగా పెట్టి అమ్ముతున్నారు. పళ్ళూ, కూరగాయల్లాంటివి బ్రైట్ కలర్స్‌తో నిగనిగలాడుతూ లేవు. అన్నీ వాటి సహజరంగూ రూపుల్తో నేచురల్‌గా ఉన్నాయి.

అమ్మకానికి పెట్టిన గుట్టలముందు గుంపులు గుంపులుగా నిలబడున్నారు మనుషులు.. వెనకబడిన మనుషులు.. వెనకబడిన తెగల మనుషులు..!

అది రోడ్డని, బస్సెళ్ళడానికి అడ్డుగా ఉన్నామనే, స్పృహ లేకుండా వస్తువులనే చూస్తూ బేరాలాడుతున్నారు.

బస్సు డ్రైవరుకి ఇది అలవాటేనన్నట్టు అసహనమేం లేకుండా హారన్‌మీద చేతిని ఉంచి, 'బొయ్యేయ్‌య్'మని మోగిస్తూనే ఉన్నాడు. చెవులు పగిలిపోయే ఆ మోతకీ వాళ్ళలో చలనంలేదు. నాకు ఒక్కసారిగ.. నా స్కూటీకి అడ్డంపడే జీవాలు గుర్తొచ్చాయి.

ఎంత హార్న్ కొట్టినా మొద్దుల్లా నిలబడుండే వాటిలోని నిశ్చలనత్వమే వీరిలోనూ..! 'ఇలాంటివారి మధ్యనా నేను పనిచేయాల్సిందీ..' అని ఒక్క క్షణం భయం వేసింది.

డ్రైవర్ కిటికీలోంచి చెయ్యి బయటకిపెట్టి ఓ కర్రముక్కతో బస్సుమీద గట్టిగాకొడుతూ, బస్సుని కొంచెంకొంచెం ముందుకి నడుపుతున్నాడు. ఆ శబ్దానికి ఒక్కొక్కరు తలతిప్పి బస్సుని చూసి, పక్కలకి తప్పుకుంటున్నారు.

మార్కెట్ దాటేశాక రోడ్డుమీద జనాలు అంతగాలేరు.

బస్సు మళ్ళీ స్పీడందుకుంది. రంపచోడవరం దాటి మారేడుమిల్లిలోకి ప్రవేశిస్తుంటే ఏదో నిశ్శబ్దం..! దట్టమైన అడవి, దానికితోడు కమ్ముకొస్తున్న చీకట్లు..!

మేం అడవిమధ్యలో ఉన్నామని మెదడుకి అర్థమయ్యేకొద్దీ.. గుండెల్లో గుబులు..!

దూరంగా ఏ జంతువుదో.. గొంతు చిరిగేంత అరుపు. సన్నని జలదరింపు నాలో..!

విజిటర్స్ బంగ్లాముందు బస్సు ఆగింది. సిమెంట్, ఇటుకల్తో కట్టున్న నాగరికపు బంగ్లాని చూశాక; వీళ్ళింత అడవిలో ఎలా ఉంటున్నారోననే ఆలోచనలూ, భయాలూపోయి ప్రశ్నలు మొదలయ్యాయి.

ఈ అడవిలోని మనుషులూ జంతువుల్లాగే అజ్ఞానంతో మొద్దుగా చలనం లేకుండా ఉంటారా..?

వీళ్ళకి అర్థమయ్యేలా మాట్లాడి మాక్కావలసిన సమాచారాన్ని సేకరించగలమా..?

స్త్రీశిశు సంక్షేమం గురించీ, పోషకాహారంతో బిడ్డలపెంపకం గురించీ, కుటుంబ నియంత్రణ గురించీ,.. వీళ్ళకి చెప్పడం సాధ్యమేనా..?

× × ×

మొదటిరోజు ట్రైనింగ్ క్లాసులయ్యాక, అందరూ బంగ్లాకి వెళ్తుంటే నేను కెమెరాతో ముందుకెళ్ళాను.

అక్కడక్కడ ఉన్న ఒక్కో ఇల్లుని చూస్తూ, ఆ పరిసరాల్ని ఫొటోలు తీస్తూ నడుస్తుంటే గంట గడిచిపోవడం తెలీనేలేదు. వెనక్కి వెళ్ళిపోదామను కుంటుంటే కనిపించింది ఓ గిరిజన అమ్మాయి.. అడవిలోంచి వస్తూ..!

ఫ్యాషన్ మోడల్సంత సన్నగా ఉండి– ఒకచేత్తో పెద్ద బస్తాలాంటి సంచిని పట్టుకుని, తలమీద మరో రెండు మూటల్ని పెట్టుకుని వస్తోంది. ర్యాంప్‌వాక్‌లు చేసే మోడల్సేమో తమ ఒంటిమీద గౌనుల్నే మోయలేరు పాపం..!

కెమెరా వ్యూలో సన్నని ఎర్రదారీ, ఆ అమ్మాయీ,.. వచ్చేలా చటుక్కున నాలుగు స్నాప్స్ లాగాను. నన్ను చూసి నవ్విందా పిల్ల.

కెమెరాలోని తన ఫొటోల్ని చూపించాను.

తనని తాను చూసుకుంటూ, “నాకు ఇస్తరా..” అంది సిగ్గుపడుతూ.

“ఫొటోలా..?” అన్నాను.

వెంటనే అవునన్నట్టు తలూపింది. ఆ ఊపుకి ఆమెతలపై మూటలు పడిపోతాయేమో అని కంగారుగ పైకిచూసి, “ఇస్తాను..తలూపకు నువ్వు.” అని, “ఏం పేరు నీపేరు..?” అనడిగాను.

నా కంగారుకి నవ్వుతూ, “గిరిజ. మీరు బంగలాకొచ్చిరా..? ఆపీసరా..?” అంది.

బరువుతో చకచకా నడుస్తున్న గిరిజని అనుసరిస్తూ, “అవునుగానీ, ఏంటివివి..?” అనడిగాను.

“అడవిసెట్ల కుంకుల్లూ, సింతకాయలూ..” చెప్పింది గిరిజ.

“వీటినేం చేస్తావ్..?” అన్నాను సంచులవంక చూస్తూ.

నా ప్రశ్నకి కళ్ళింత చేసుకుని ‘అదికూడా తెలీదా’ అన్నట్టు చూసింది

గిరిజ. "ఈ కుంకుల్లూ, సింతకాయలూ ఏరుకెళ్ళి కోవటిదొరలకిచ్చి రొక్కం దెచ్చుకుంటాం.." అంది.

తనతో నడుస్తూ, తన చదువూసంధ్యల వివరాలన్నీ అడిగాను. నడక ఆపకుండానే జవాబిస్తోంది గిరిజ. తను చెప్పినదంతా వింటుంటే చాలా ఆశ్చర్యమేసింది. గిరిజ ఏమీ చదువుకోలేదు, కనీసం తెలుగు అక్షరాలూ చదవడం రాదు. ఈ ఊళ్ళో చాలామంది అంతేనంట.

నిజమే.. వీరు నాగరికవాసులంత అభివృద్ధి చెందలేదు. కాబట్టే వీరందరికీ ఆరోగ్యం, విజ్ఞానాల్ని పంచమనేగా మాకు ఈ ఉద్యోగాలు ఇస్తున్నది..!

× × ×

వారంరోజులు గడిచాయి.

ఆదివారం ట్రైనింగుకి సెలవు. అందుకే తీరికగా ఉదయం పనులు కానిస్తున్నాను.

సాయంత్రాలు ఆహ్లాదంకోసం ప్రకృతిలోకి చేసే ప్రయాణంలో గిరిజ ప్రతిరోజూ తారసపడుతూనే ఉంది. ఈ కొద్దిరోజుల్లోనే మా పరిచయం స్నేహంగా మారింది.

తను నాకోసం రోజూ ఉదయాన్నే బంగ్లాకి వచ్చేది.

నన్ను పలకరించి, అడవిలోకి వెళ్ళేది. సాయంత్రాలు క్లాసవగానే నేను అడవివైపు వెళ్ళేదాన్ని. దారిలో ఎక్కడోచోట మూటల్నీ, సంచుల్నీ మోసుకొస్తూ ఎదురుపడేది గిరిజ. బరువుని అందుకోబోతే అస్సలు ఇచ్చేదికాదు. ఆ సంచుల్లోంచి మంచి రుచున్న పళ్ళేవో నా చేతిలో పెట్టి, ఆ రోజుటి అడవికబుర్లు చెప్తూ ముందుకు నడిచేది.

గిరిజతో నా స్నేహాన్ని చూసిన మా కొలీగ్స్ ముఖాలు ముడుచుకుపోయాయి. దానికి కారణం ఏ ఫ్యాషన్లూలేని, నల్లబారి ఎండిపోయినట్టున్న గిరిజ రూపం వారికి నచ్చకపోవడమే.

గిరిజ పదహారేళ్ళ పిల్ల. ఆ వయసువారిలో ఉండాల్సిన చలాకీతనం పుష్కలంగా ఉన్న అమ్మాయి. కానీ, పోషకాహారలోపాన్ని సూచిస్తూ సంపూర్తిగ

ఎదగని ఆ అమ్మాయిదేహం మగవాడి శరీరంలా ఉంటుంది. అలా అనుకోగానే పోషకాహారాన్ని తీసుకునే ఎందరో అందాలభామల దేహాలూ ఇలాగే ఉంటున్నా యన్నది గుర్తొచ్చింది.

గిరిజమాటల్లో స్పష్టత ఉండదు. వాక్యాల్లో కర్త కర్మ క్రియలు అర్థవంతమైన వరుసలో ఉండవు. ఆ వాక్యాల్లో ఉండాల్సిన విభక్తులు, సర్వనామాలు ఏ కోశానా కనిపించవు.

అడవితప్ప బయటి ప్రపంచం, కమ్యూనికేషన్స్, రకరకాల చదువులూ, భాషలూ,.. ఏవీ తెలీదు గిరిజకి. ఆమెగురించి ఆలోచిస్తుండగానే వచ్చింది గిరిజ.

మా మాటలమధ్య 'ఈ రోజు ఆదివారం..! మా ట్రైనింగుకి సెలవ'ని చెప్పాను.

మెరిసే కళ్ళతో, "నాఎంట రాగూడదా..?" అంది.

"ఎక్కడికి..?" అనడిగాను.

"ఇంటికెల్లి సంత కాడకెల్దాం.." అంది. ఆమెకళ్ళలో నన్ను వాళ్ళింటికి తీసుకెళ్ళాలన్న ఆరాటం. సరేనన్నాను కెమెరాని చేతిలోకి తీసుకుంటూ.

పావుగంట నడిచాక ఓ తాటాకు ఇంటిముందు ఆగింది గిరిజ. తనతో లాక్కొచ్చినట్టుగ వచ్చానుకాబట్టి పావుగంటలో చేరానుగానీ నేనైతే ముప్పావుగంటకి తక్కువలో వచ్చుండేదాన్నికాదు.

"రాండి.." అంటూ నా చెయ్యి పట్టుకుని లోపలకి తీసుకెళ్ళింది.

ఇంట్లోకి వెళ్ళాను. అరికాళ్ళకి చల్లగ తగిలింది మట్టిఇంటి స్పర్శ. లోపల ఎవరూలేరు. కుడివైపు ఏదో గుడ్డ తెరగా వేసుంది. నా చేతిని పట్టుకుని తీసుకెళ్తూ, తెరని పక్కకి తోసింది గిరిజ.

అక్కడ నులకమంచంలో ఒక బక్కచిక్కిన ఆడదేహం..!

ఒక్క క్షణం బిత్తరపోయాను.

''మా అమ్మ..'' నాతో చెప్పి, ''అమ్మా.. నే చెప్పలా.. ఆ దొరమ్మగారు..'' అంది గిరిజ తల్లిపక్కలో కూర్చుంటూ.

గిరిజవాళ్ళమ్మ కళ్ళు పెద్దవి చేసి, నన్ను చూస్తూ.. నమస్కారం

పెట్టడానికి చేతులు లేపబోయిందిగానీ, పుల్లల్లా బలహీనంగా ఉన్న ఆవిడ చేతులు పైకి లేవలేదు. అసంకల్పితంగా నేనే చేతులు జోడించాను.

"అమా.. నే దొరమ్మగారికేవన్నా పెడతాను.." అంటూ లేచింది గిరిజ.

"నాకేమీ వద్దుగానీ, నువ్వు కూర్చో. అమ్మకేవైంది..? డాక్టరుకి చూపించావా..? ఏంటి ఇబ్బంది..?" అనడిగాను.

"అదేదో టీబీ జబ్బట అమ్మగారూ. బాగా ముదిరిపోనాదట. పెబుత్తాసుపత్రి డాట్రుగారు మందులేదన్నారు. అక్కడ్కీ అప్పుజేసి పట్నం తీస్కపోయి వయిద్యం చేయించిన.." నిరాశగ నిట్టూర్చింది గిరిజ.

నేనేం చెప్పాలో తెలీక మౌనంగా ఉండిపోయాను.

నన్నుండమని, గిరిజ తెర బయటకి వెళ్ళింది. నేను ఆవిడ్నే చూస్తూ కూర్చున్నాను. నాతో ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ, చెప్పలేకపోతోంది ఆవిడ. కళ్ళతోమాత్రం గిరిజ వెళ్ళినవైపు చూపిస్తోంది. అదీ ఏదో అభ్యర్థనగా..!

నాలుగునిముషాలకి సత్తుపళ్ళెంతో వచ్చింది గిరిజ. బాదంఆకులు వేసున్న ఆ పళ్ళెంలో రామాఫలాలు, మరేవో వింతపళ్ళూ ఉన్నాయి. నేను వద్దని వారించాను. మాట్లాడే గిరిజతోపాటూ, మాట్లాడలేని గిరిజ వాళ్ళమ్మగారూ ఊరుకోలేదు.

రామాఫలాల గురించి వినడం, ఇంటర్నెట్‌లో ఫొటోల్ని చూడ్డమేగానీ ప్రత్యక్షంగా చూస్తోంది ఇప్పుడే. అందుకే ఆ పండుని చేతిలోకి తీసుకున్నాను.

పళ్ళెన్ని నా చేతిలోపెట్టి, మరోపళ్ళెం తెచ్చుకుంది గిరిజ. వలిచిన పళ్ళని తల్లికి పెడుతూ ఎన్నో కబుర్లు చెప్పింది.

తండ్రితో తన బాల్యం గురించీ, ఆయన అడవిలో క్రూరమృగం బారినపడి మరణించడం గురించీ, ఆ తరువాత తల్లి ఆరోగ్యం క్షీణించడం, తామిద్దరి పోషణకోసం పదేళ్ళవయసులోనే తాను అడవిబాట పట్టడం,.. ఇలా అన్ని సంఘటనల్నీ నిర్భావమైన మాటల్తో నా ముందు పరిచింది.

అనుభవాలు నేర్పిన రాటుదనంవల్ల ఆ జ్ఞాపకాలేవీ ఆమెలో ఎటువంటి ఉద్వేగాల్నీ కలిగించలేకపోతున్నాయనుకుంట..!

గోరువెచ్చని అనుభవాలు, కొండంత విషాదాల మధ్య.. చల్లని ఇంట్లో

తియ్యని పళ్ళరుచి.. నాలో కొత్త భావోద్వేగం..! అమృతాన్నీ, విషాన్నీ ఒకేసారి గొంతులోకి పోసుకున్నట్టు..!!

× × ×

ఆ మధ్యాహ్నం గిరిజా, నేనూ ఎడ్లబండిలో సంతకి బయల్దేరాం.

బండిలో ఎన్ని బుట్టల చింతపండుందో; ఎన్ని డజన్ల సపోటాలు, రామాఫలాలు, సీతాఫలాలూ ఉన్నాయో లెక్కలేసుకుంటోంది గిరిజ. ఇంత చిన్న వయసులో ఎన్ని కష్టాలో ఆమెకి..!

ఆలోచనల్లో ఉండగానే సంతదగ్గరకి వచ్చేశాం.

సంతంటే ఆ రోజు బస్సులో వస్తున్నప్పుడు చూసిన మార్కెట్టే..! బండిలోని సరుకుని అమ్మకం దగ్గరకి చేర్పించింది గిరిజ. గిరిజతో పాటూ నేనూ 'కోవటిదొర' దగ్గరకి వెళ్ళాను.

గిరిజని చూసి, సరుకు కాటావేస్తూ, "యాభైఐదు.. ఊ.. యాభైకేజీల చింతపండూ.. కేజీకి ఇరవై.. యాభైకేజీలకి ఆరొందలు.. ఇదిగో డబ్బు. ఊ.. ఇంకేమున్నాయ్.." అంటూ ఆరొందలిస్తూ, మిగిలిన సరుకువంక ఆశగా చూశాడు ఆ కోవటిదొర.

డబ్బులు తీసుకుంటున్న గిరిజని చెయ్యిపట్టుకుని ఆపుతూ, "యాభై ఐదు కేజీలకి పదకొండొందలు వస్తాయ్ కదా.. ఆరొందలు ఇస్తున్నారేంటి..?" గట్టిగా అడిగాను నేను.

అతను కొంచెం తడబడుతూనే, "ఎంతా..? ఆరొందలేగా.." అన్నాడు దబాయిస్తూ.

డబ్బుదగ్గరా, కాటాదగ్గరా అతను చేస్తున్న మోసం అర్థమైంది.

ఎప్పుడూ ఇంతేనా..? పాపం.. గిరిజ ఇలా ఎంతసొమ్ము పోగొట్టుకుని ఉంటుందో..!

'చెమట చిందిస్తూ దేహాన్ని కట్టెగా చేసుకునే ఈ గిరిజన బిడ్డల్ని మోసం చేస్తున్న దళారీలు- ఎందరి కష్టార్జితపు రక్తాన్ని జలగల్లా పీల్చుకుంటున్నారో..' అనుకోగానే నరాల్లోకి సర్రున కోపం వచ్చింది.

మా సరుకు వేరేదగ్గర అమ్ముకుంటామంటూ గిరిజ చేయిపట్టుకుని,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Isuka+Poolu**

* * *